# తెలంగాణ జైత్రయాత్ర 2023

www.ntnews.com



## కాంగ్రెస్ ప్రేక్షక పాత్ర..

తెలంగాణలో ముల్కీ రూల్స్ ఉండాల్సిందేనని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును కాలరాసి మరీ ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగ సవరణ చేస్తుంటే మౌన, ప్రేక్షక పాత్ర పోషించింది తెలంగాణ కాంగ్రెస్ నాయకులు కాదా? అధికారం, పదవులు, చిల్లర మల్లర పైరవీల కోసం ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టి, తెలంగాణ ప్రజల గోస పోసుకున్నరు కాంగ్రెస్ లీడర్లు. కాంగ్రెస్ నాయకులు వాళ్ల స్వార్థానికి తెలంగాణను వాడుకున్నరు, ఆడుకున్నరు తప్ప ఎన్నడూ మేలు చేయలేదు.

■ కేసీఆర్

తెలంగాణ ఎలా వచ్చిందో కండ్లముందున్న చరిత్ర. అదే చరిత్ర పుటలను ఓ 58 ఏండ్లు వెనక్కి తిప్పితే.. 1956లో ఉన్న తెలంగాణను ఎవరు ఊడగొట్టారో తెలుస్తుంది. ఇంకో నాలుగేండ్లు వెనక్కి వెళ్తే విలీన ప్రక్రియ వెనుక ఉన్న కాంగ్రెస్ కుయుక్తులు అర్థమవుతాయి. హైదరాబాద్ స్టేట్‌ను నాన్ ముల్కీల ఎస్టేట్‌గా మార్చి స్థానికులను ఏమార్చిన కాంగ్రెస్ వైఖరికి తొలి నిరసన కేంద్రం వరంగల్. పోరుఖిల్లాలో మొదలైన 'ముల్కీ ఉద్యమం'.. కాంగ్రెస్ పార్టీ మన బిడ్డల ఉసురుతీసి అణచి వేసిందనేది చారిత్రక వాస్తవం.

# ఓరుగల్లులో పుట్టిన కాక

**27 జూన్ 1952**
**హైదరాబాద్ రాష్ట్ర శాసన సభా సమావేశాలు**

**'పోలీసు చర్య తర్వాత... పర్మినెంట్ ఉద్యోగాలలో నాన్ - ముల్కీలను ప్రభుత్వం నియమించిందా? ఎంతమందిని నియమించారు? నాన్ ముల్కీలను నియమించడానికి కారణం ఏమిటి?'**


● **జి. హనుమంతరావు, ఎమ్మెల్యే**

'నాన్ ముల్కీలకు (స్థానికేతరులకు) శాశ్వత ఉద్యోగాలు ఇచ్చింది నిజమే. ఒక్క పోలీస్ శాఖలనే 4,981 మంది నాన్ ముల్కీలను (స్థానికేతరులను) నియమించినం. అండ్ల 3,111 మంది ఆంధ్రోళ్లు (మదరాసీలు) ఉన్నరు. ఈ నాన్ ముల్కీలల్ల మెట్రిక్యులేషన్ కూడా సదువనోళ్లు 407 మంది ఉన్నరు. ఏ విద్యార్హతలూ లేనోళ్లు 399 మంది ఉన్నరు. మిగిలినోళ్ల చదువుల సంగతి తెల్వదు.

● **బూర్గుల రామకృష్ణారావు, హైదరాబాద్ రాష్ట్ర ముఖ్యమంత్రి**

'ఒత్తిళ్ల కారణంగానే పోలీస్ శాఖలో నాన్ ముల్కీలకు ఉద్యోగాలు ఇచ్చామ'ని ముఖ్యమంత్రి ఒప్పుకోలును 1952 జూన్ 28న గోలకొండ పత్రిక ప్రచురించింది. కాంగ్రెస్ పాలకుల అండతో ఇక్కడ ఉన్నత పదవుల్లో కుదురుకున్న నాన్ ముల్కీలు తమ బంధువులకు బోగస్ ముల్కీ పత్రాలు సృష్టించి.. ఉద్యోగాలు ఇచ్చుకున్నారు. ఇదేదో తెలియక చేసింది కాదు. తెలంగాణకు కాంగ్రెస్ తెలిసి చేసిన ద్రోహం. ఆంధ్రను హైదరాబాద్‌లో విలీనం చేయాలని అక్కడి మేధావులు, రాజకీయ నేతల డిమాండ్లు వినిపిస్తున్న రోజులవి. కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా, ఆ దిశగా యోచిస్తున్న తరుణమది. అలాంటి సమయంలో అప్రమత్తంగా ఉండాల్సిందిపోయి.. తెలంగాణను పణంగా పెట్టిన ఘనమైన చరిత్ర కాంగ్రెస్‌కే చెల్లింది.

తెలంగాణలో విద్యావంతులు లేరన్న కారణం చూపుతూ పరాయి ప్రాంతం వారికి వేల సంఖ్యలో ఉద్యోగాలు ఇచ్చింది ఈ కాంగ్రెస్సే! ఒక్క పోలీసు శాఖలో జరిగిన నియామకాల్లో వేలమంది నాన్ ముల్కీలు ఉండటం ఆ పార్టీ తీరుకు నిదర్శనం. 'ఒత్తిళ్ల కారణంగానే పోలీస్ శాఖలో నాన్ ముల్కీలకు ఉద్యోగాలు ఇచ్చామ'ని ముఖ్యమంత్రి ఒప్పుకొన్నాడని 1952 జూన్ 28న గోలకొండ పత్రిక ప్రచురించింది. కాంగ్రెస్ పాలకుల అండతో ఇక్కడ ఉన్నత పదవుల్లో కుదురుకున్న నాన్ ముల్కీలు.. అధికార బలంతో తమ బంధువులను రప్పించి, బోగస్ ముల్కీ పత్రాలు సృష్టించి.. ప్రతి శాఖలోనూ వందల సంఖ్యలో ఉద్యోగాలు ఇచ్చుకున్నారు. విద్యాశాఖలో ఇన్‌స్పెక్టర్‌గా చేరిన పార్థసారథి ఇలా వచ్చినవాడే! 'గైర్ ముల్కీ గో బ్యాక్' నినాదం పురుడు పోసుకోవడానికి ఆ అధికారి దుశ్చర్యలు నాంది పలికాయి. వరంగల్ డివిజన్‌లో పనిచేస్తున్న ఆయన ఒకేసారి 100 మంది ఉపాధ్యాయులను బదిలీ చేశారు. దీనిపై విద్యార్థులు నిరసించినా.. కాంగ్రెస్ సర్కార్ కిక్కురుమనలేదు.



బూర్గుల రామకృష్ణారావు

### తొలి అమరుడు రషీద్

విద్యాశాఖ, వరంగల్ డివిజన్ ఇన్‌స్పెక్టర్ పార్థసారథి బోగస్ ముల్కీ సర్టిఫికెట్‌తో కొలువులో చేరాడని ప్రభుత్వానికి హయగ్రీవాచారి ఫిర్యాదు చేశారు. పార్థసారథి 100 మందికిపైగా ఉపాధ్యాయులను ఒకేసారి బదిలీ చేశాడు. హనుమకొండలోని సెంట్రల్ మిడిల్ స్కూల్‌లో ఉపాధ్యాయులూ బదిలీ అయినవాళ్లలో ఉన్నారు. వాళ్ల ఇంక్రిమెంట్‌ను ఆపాడు. పార్థసారథిని ఆ పాఠశాల ప్రిన్సిపల్ రషీద్ ఉల్ హసన్ ఆక్షేపించాడు. రషీద్‌పై కక్ష పెంచుకున్న పార్థసారథి.. వేధింపులు మొదలుపెట్టాడు. ఆ బాధలకు రషీద్ గుండె ఆగి కన్నుమూశాడు. పార్థసారథి తప్పుడు నిర్ణయాలపై విద్యార్థులు జూన్ 28న ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు. జూలై 24న డిప్యూటీ డైరెక్టర్ విచారణ చేపట్టాడు. ఈ సందర్భంగా 'ఇడ్లీ సాంబార్ గో బ్యాక్, గైర్ ముల్కీ గో బ్యాక్' అంటూ విద్యార్థులు హనుమకొండ చౌరస్తా నుంచి సుబేదారి వరకు వరంగల్‌లో ఊరేగింపు తీశారు. ముల్కీ ఉద్యమ చరిత్రలో తొలి నిరసనగా వరంగల్ విద్యార్థి ప్రదర్శన చరిత్రకెక్కింది.

### మాటతప్పిన ముఖ్యమంత్రి


నాన్ ముల్కీ పోరాటం దావానలంలా వరంగల్ జిల్లా మొత్తం పాకింది. ఆగస్టు 1న ఖమ్మంమెట్టు, 2న మహబూబాబాద్, 3న మధిర, 4న ఇల్లెందు పట్టణాల్లో 'నాన్ ముల్కీ గో బ్యాక్' నినాదాలతో ఊరేగింపులు తీశారు. నాన్ ముల్కీలను తప్పించాలని, ఉపాధ్యాయ బదిలీలను నిలిపివేయాలని విద్యార్థి కార్యాచరణ కమిటీ ముఖ్యమంత్రిని కోరింది. సబ్-కమిటీ వేస్తామని బూర్గుల తప్పించుకున్నారు .ఆగస్టు 22న ముఖ్యమంత్రి వరంగల్ వచ్చాడు. 'మాటిచ్చినవ్, మర్చిపోయినవ్. ఏంది నీ సంగతి' అన్న తీరుగ విద్యార్థి కార్యాచరణ కమిటీ సీఎంని నిలదీసింది. 'హైదరాబాద్ పోంగనే క్యాబినెట్ మీటింగ్ పెట్టి, సబ్-కమిటీ నియమిస్తానని హామీ ఇచ్చాడు. ఆగస్టు 27 వరకు ప్రభుత్వ నిర్ణయం కోసం ఎదురుచూస్తామని, ఆ తర్వాత నిరవధిక సమ్మె చేస్తామని విద్యార్థులు గడువుపెట్టారు.
విద్యార్థి ఉద్యమం వరంగల్ జిల్లా నుంచి హైదరాబాద్‌కు విస్తరించింది. ముల్కీ రూల్స్ అమలు చేయాలని ఆగస్టు 24న బొల్లారంలో విద్యార్థి సభ జరిగింది. ఆగస్టు 26న నిర్వహించ తలపెట్టిన విద్యార్థి సమ్మెకు ఆ సమావేశం మద్దతు పలికింది. విద్యార్థుల డిమాండ్‌లను పరిశీలించేందుకు సబ్ కమిటీని నియమిస్తున్నట్టు ఆగస్టు 26 రాత్రి ఆగమేఘాల మీద నిర్ణయం తీసుకున్నారు. అది విద్యార్థులకు చేరలేదు. ఆగస్టు 27న వరంగల్, హైదరాబాద్, సికింద్రాబాద్, ఔరంగాబాద్, ఖమ్మం, మధిర, మహబూబాబాద్‌లో విద్యార్థి సమ్మె విజయవంతమైంది. ఆ సమ్మెతో ముల్కీ ఉద్యమం నల్లగొండకు విస్తరించింది. సబ్ కమిటీ వేస్తున్నట్టుగా ముఖ్యమంత్రి ప్రకటనను స్వాగతిస్తూ సమ్మెను విరమించారు.

### ఓరుగల్లు పోరు కేక

నాటి సమ్మెలో పాల్గొనవద్దని వరంగల్ కలెక్టర్ విద్యార్థులపై ఒత్తిడి తెచ్చారు. కానీ, విద్యార్థులు సమ్మెను విజయవంతం చేశారు. సమ్మెకు నాయకత్వం వహించిన విద్యార్థులపై ఆగస్టు 28న వరంగల్ పోలీసులు దాడి చేశారు. ఈ..

మిగతా 2వ పేజీలో..

## థౌజండ్ వాలా..






ఇక్కడి ఉద్యోగాలు ఈ ప్రాంతం వారికే దక్కేలా 1919లో నిజాం ఇచ్చిన ముల్కీ రూల్స్‌ను, పెద్ద మనుషుల ఒప్పందాన్ని, సుప్రీంకోర్టు ఉత్తర్వులను సమైక్య పాలనలో కాలరాశారు. ఇప్పుడు తెలంగాణకు న్యాయం జరగాలంటే ముల్కీ రూల్స్‌కు మించిన స్పిరిట్ అమలు కావాలనే కోణంతో పని చేశాం. ఉద్యోగాల్లో తెలంగాణ ప్రజల హక్కులను శాశ్వతంగా కాపాడేలా 95 శాతం లోకల్ కోటాతో రాష్ట్రపతి ఉత్తర్వులు తెచ్చాం. ● కేసీఆర్

# 1952 కాంగ్రెస్ నెత్తుటి సంతకం



## సెప్టెంబర్ 3న ఏం జరిగింది?

గైర్ జిమ్మేదారీ.. కాంగ్రెస్ డీఎన్ఏ! తెలంగాణ ఇచ్చామని చెబుతున్న ఆ పార్టీ గైర్ జిమ్మేదారీ వల్లే.. ఉన్న తెలంగాణ ఉనికిని కోల్పోయింది. 1952లో హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ ప్రభుత్వం గైర్ జిమ్మేదారీతో.. ముల్కీ కానూన్ కాగితాల్లో మూలిగింది. హైదరాబాద్ రాష్ట్రమంతా నాన్ ముల్కీలకు నెలవైంది. వాదాలు చేసి, వాయిదాలు వేయడంతో ముల్కీ ఉద్యమం పురుడు పోసుకుంది. యావత్ హైదరాబాద్ స్టేట్ నెత్తురోడింది. 'గైర్ ముల్కీ గో బ్యాక్' అని నినదించిన మన బిడ్డలపై కాంగ్రెస్ కర్కశత్వం బందూక్‌లు పేల్చింది. 1952లో కాంగ్రెస్ చేసిన నెత్తుటి సంతకం సిటీ కాలేజీ గోడలపై నేటికీ పచ్చిగానే కనిపిస్తుంది. కాంగ్రెస్ క్రూరత్వానికి, విద్యార్థుల అమరత్వానికి మదీనా చౌరస్తా ఓ చారిత్రక సాక్ష్యం.

...✍ నాగవర్ధన్ రాయల

- ముల్కీ ఉద్యమంపై ఉక్కుపాదం
- విద్యార్థుల పట్ల కర్కశంగా వ్యవహరించిన కాంగ్రెస్ పార్టీ
- సిటీకాలేజీ సాక్షిగా యువతపై విరిగిన లాఠీ
- మదీనా వీధిలో మారణహోమం
- తుపాకులతో విచక్షణారహితంగా కాల్పులు
- ఎనిమిది మంది విద్యార్థులను బలిగొన్న తూటాలు
- వందల మందికి గాయాలు

**ఇంతకీ ముల్కీ ఉద్యమం మొదలైంది ఎవరి వల్ల?**
**ఉద్యమాన్ని అణచివేసింది ఎవరు?**
**విద్యార్థులను బలి తీసుకున్నది ఎవరు?**
**అన్ని ప్రశ్నలకూ సమాధానం.. కాంగ్రెస్!**

తేది: 1952 సెప్టెంబర్ 3
సమయం: ఉదయం 10 గంటలు
ప్రదేశం: ఉస్మానియా యూనివర్సిటీ సైన్స్ కాలేజీ, సైఫాబాద్, హైదరాబాద్

ముల్కీ ఉద్యమానికి మద్దతుగా విద్యార్థి ఊరేగింపు బయల్దేరింది. 'గైర్ ముల్కీ గో బ్యాక్' నినాదాలు నగరమంతా ప్రతిధ్వనించాయి. చల్లటి వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. అందరి సంకల్పం ఒకటే! కాంగ్రెస్ కుయుక్తులను కూకటివేళ్లు సహా పెకిలించివేయాలని! ప్రభుత్వ కార్యాలయాలను నాన్ ముల్కీల అడ్డాగా మార్చిన కాంగ్రెస్ కుటిలత్వాన్ని కడిగిపారేయాలని! పిడికిళ్లు బిగించిన యువత ఉద్వేగంగా కదులుతున్నది. ఒక్కో అడుగు.. కాంగ్రెస్ నేతల గుండెల్లో దడ పుట్టించింది. సమస్య పరిష్కారానికి చొరవ చూపని కాంగ్రెస్.. మన యువతపై కత్తిగట్టింది. పోలీసు బలగాలను రంగంలోకి దించింది. కాసేపటికే పోలీసు జీపులు అటుగా వచ్చాయి. ఖాకీలు విద్యార్థులను సముదాయించే ప్రయత్నం చేయలేదు. దౌర్జన్యానికి దిగారు. లాఠీలకు పని చెప్పారు. దొరికిన వారిని దొరికినట్టు చితకబాదారు. ఆ దెబ్బతో విద్యార్థి లోకం తోకముడుస్తుందని భావించారు వాళ్లు. కానీ, అసలు కథ అప్పుడే మొదలైంది..

### మరి కాసేపటికి..

విద్యార్థిలోకం నివురు గప్పిన నిప్పులా ఉందని భావించిన హైదరాబాద్ పోలీస్ కమిషనర్.. 'జంట నగరాల్లో ఊరేగింపులు, సభలను నిషేధిస్తూ' హుటాహుటిన ఉత్తర్వులు జారీచేశారు. విద్యార్థులు ఇవేవీ పట్టించుకోలేదు. పోలీసుల నిషేధాజ్ఞలను ధిక్కరించి నగరం నలుమూలల నుంచి ఒక్కొక్కరుగా సిటీ కాలేజీ బాటపట్టారు. పదిమందయ్యారు, వంద దాటారు, వేలకు చేరారు. సిటీ కాలేజీ ప్రాంగణమంతా విద్యార్థులే. అందరూ నినాదాలు చేస్తూ ఒక్కసారిగా రోడ్డెక్కారు. 'గైర్ ముల్కీ గో బ్యాక్..' అని నినదిస్తూ, కాంగ్రెస్ పార్టీ విధానాన్ని ప్రశ్నిస్తూ కదంతొక్కారు. మహబూబ్ షాహీ రోడ్డులో ప్రదర్శన కొనసాగుతున్నది. పది నిమిషాలకే పోలీసు బలగాలు అక్కడికి వచ్చిపడ్డాయి. ఊరేగింపుపై టియర్‌గ్యాస్ ప్రయోగించారు. పిడుగుల్లా వచ్చిపడుతున్న బాష్పవాయు గోళాలను తప్పించుకుంటూ విద్యార్థులు చెల్లాచెదురయ్యారు. మళ్లీ క్షణాల్లో అందరూ ఒక్కటై సిటీ కాలేజీ ఆవరణలో రణానికి సిద్ధమయ్యారు.

### ● గూండా హుకూమత్ ఖతమ్ కరో

**సిటీకాలేజీ,** చార్మినార్ పరిసరాల్లో లాఠీచార్జీ, కాల్పులకు విద్యార్థులు చెల్లాచెదురయ్యారు. అయినా ఇంటికి వెళ్లకుండా... నగర వీధుల్లో తిరగసాగారు. కొందరు అఫ్జల్‌గంజ్ నుంచి అబిడ్స్ వైపు కదిలారు. మొజంజాహి మార్కెట్ దగ్గర కాచుకొని ఉన్న పోలీసులు ఆ యువకులను లాఠీలతో చావబాదారు. పోలీసుల నుంచి తప్పించుకున్న కొందరు అబిడ్స్ నుంచి కోఠి వైపు పరిగెత్తారు. కోఠిలో ఓ సభలో ముఖ్యమంత్రి భార్య ప్రసంగిస్తున్న దృశ్యం వారికి కనిపించింది. ఆ సభలోకి దూరిన విద్యార్థులు.. 'ఇక్కడ ఉద్యోగాల కోసం అడుగుతుంటే సమాధానం చెప్పేవాళ్లు లేరు. అడిగిన వాళ్లనే చంపుతున్నారు. ఆపండి మీ ప్రసంగం' అని నిలదీశారు. అక్కడే ఉన్న కాంగ్రెస్ సీఎం కారును గుర్తించి దానికి నిప్పంటించారు. 'గూండా హుకూమత్ ఖతమ్ కరో' అని నినాదాలు చేశారు.

### నిరసన నిషిద్ధమైన వేళ..

అప్పటి అధికార కాంగ్రెస్ పార్టీ ఉత్తర్వులు తు.చ. తప్పకుండా పాటించిన పోలీసులు విద్యార్థుల గొంతు నొక్కడమే లక్ష్యంగా సిటీ కాలేజీకి చేరుకున్నారు. నాలుగు దిక్కుల నుంచీ కాలేజీని చుట్టుముట్టారు. విద్యార్థులు భయపడలేదు. పోలీసుల చేతులు లాఠీలు పడితే.. విద్యార్థుల పిడికిళ్లు రాళ్లందుకున్నాయి. మళ్లీ బాష్పవాయు గోళాల ప్రయోగం జరిగింది. టియర్ గ్యాస్..

మిగతా 2వ పేజీలో..